క్లుప్తంగా

అటవీ భూముల్లోకి ప్రవేశిస్తే చర్యలు



ఆక్రమణలకు గురైన భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఓజిలి: అటవీ భూముల్లోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివరామసుబ్బయ్య హెచ్చరించారు. మండలంలోని కొండవల్లిపాడులో 1-1 సర్వే నంబర్‌లో భూ ఆక్రమణలకు గురైన భూములను తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలసి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆక్రమణకు గురైన 20 ఎకరాలు భూముల్లో ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట సర్పంచ్ కే ప్రభాకర్‌రాజు, జే రవి తదితరులు పాల్గొన్నారు.

కిలివేటి అభినందన

నాయుడుపేట: రాష్ట్ర రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిట్టేటి మనోజ్‌ను గురువారం రాత్రి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అభినందించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మనోజ్‌కు ఎమ్మెల్యే శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కారించి, అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులతో హెచ్‌ఎం అబ్బాస్

కలువాయి: ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ లక్ష్మీ సాహితి, కె మణిచందన, సాకేత్‌కృష్ణ, ధనుష్, హారిక, చీపినాపి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కె.శ్రేయ ట్రిపుల్ ఐటీ కళాశాలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు ఎస్‌డీ అబ్బాస్, ఎస్ జనార్దనరెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీ మహేష్ విద్యార్థులను అభినందించారు.

మహనీయుల విగ్రహాల పరిశీలన



నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తనయుడు

గూడూరురూరల్: పట్టణంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కుటుంబసభ్యుల దాతృత్వంతో ఏర్పాటు చేస్తున్న మహనీయుల విగ్రహాలను గురువారం ఎమ్మెల్యే తనయుడు నవీన్‌గుప్త పరిశీలించారు. ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేస్తున్న జ్యోతిరామ్‌పూలే, సావిత్రిబాయి పూలే, జగ్జీవన్‌రామ్, మథర్ థెరిస్సాల విగ్రహాల పనులు ఎంత మేరకు జరిగాయన్న విషయంపై ఆరా తీశారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ రాఘవరెడ్డి,నేతలు మురళీ, అల్తాఫ్, కే శ్రీనివాసులు ఉన్నారు.

క్రైస్తవుల శాంతియుత ర్యాలీ



కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

గూడూరురూరల్: ఉత్తరాది రాష్ట్రమైన మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గూడూరు డివిజన్ పాస్టర్స్, లీడర్స్ అండ్ కమ్యూనిటీ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో క్రైస్తవులు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. అనంతరం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు డానియేల్ రవికుమార్ మాట్లాడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టి క్రైస్తవులపై దాడులు చేయడం సరికాదన్నారు. కేపీ లూథర్‌బాబు, పాస్టర్లు అబ్రహాం, ఎం రవికుమార్, సుధీర్ జాషువా, జే మ్స్ ప్రభాకర్, బ్రదర్ టి.జె.మార్క్, ప్రభు దాస్, కిషోర్‌కుమార్, శ్యామ్‌కుమార్, పాల్గొన్నారు.

108లో ప్రసవం

సైదాపురం: ఓ గర్భిణికి కష్టతరమైన కాన్పుని 108 సిబ్బంది సులభంగా చేయడంతో ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. సిబ్బంది కథనం మేరకు.. మండలంలోని గంగదేవిపల్లెకు చెందిన అంకమ్మకు గురువారం పురిటి నొప్పులు వచ్చాయి. స్థానికులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో సైదాపురం 108 వాహన ఈఎంటీ ఎం అశోక్‌కుమార్ సకాలంలో గంగదేవిపల్లెకు చేరుకుని, పురిటి నొప్పులతో బాధపడుతున్న అంకమ్మకు వైద్యసేవలు అందించారు. దీంతో అంకమ్మ ఓ మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉండడంతో ఆమె కుటుంబ సభ్యులు 108 వాహన సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.

దుర్గామల్లేశ్వరికి పూజలు

నాయుడుపేటటౌన్: మండలంలోని తిమ్మాజికండ్రిగ సమీపంలో ఉన్న దుర్గామల్లేశ్వరి ఆలయంలో గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ధ్వజ స్తంభానికి తొడుగులు అమర్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, పూజలు జరిపారు.

సురక్షతో ప్రజలకు సత్వర సేవలు

గూడూరురూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మేకనూరులో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, సర్పంచ్ జీ విజయ, నాయకులు రమేష్ యాదవ్, డీటీ శిరీషా, ఈఓపీఆర్డీ జితేంద్రకుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

గూడూరు మున్సిపాలిటీ అశోక్‌నగర్, మాళవ్యానగర్-1, నెల్లటూరు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నెల్లటూరులో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.

పేదలకు తప్పిన తిప్పలు

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పాయని జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య తెలిపారు. మండలంలోని కడివేడు, తిక్కవరం సచివాలయాల పరిధిలో గురువారం ఎంపీడీఓ నిర్మలాదేవి, తహసీల్దార్ శ్రీనివాసులు పర్యవేక్షణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చెంగయ్య, సర్పంచ్‌లు కే.వెంకటమ్మ, సీ.నారాయణ, జీ.సుమలత, ఓ.సతీష్ రెడ్డి, సుభాషిణి, ఎంపీటీసీ సభ్యులు డీ.శైలజ, డీ.కోటేశ్వరరావు, నాయకులు వీ.మనో హర్‌కుమార్‌రెడ్డి, జే మధురెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సురక్షతో సంక్షేమం

వెంకటగిరిరూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులందరికీ తక్షణమే సంక్షేమం అందుతుందని ఎంపీపీ తనుజారెడ్డి అన్నారు. మండలంలోని సోమసానిగుంట పంచాయతీ పాలగొండసత్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పద్మావతి, ఏడీఏ నాగార్జునసాగర్, వైస్ ఎంపీపీ సుధాకర్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం సుమతి పాల్గొన్నారు.



గూడూరురూరల్: ధ్రువపత్రం అందజేస్తున్న ఎల్లసిరి, జెడ్పీటీసీ సభ్యురాలు

ప్రజా సమస్యల పరిష్కారం

పెళ్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం శిరసనంబేడులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ రామయ్య, ఎంపీడీఓ సురేష్‌బాబు, కార్యదర్శి వసంత్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, ఎంఈఓ సుబ్రమణ్యం, ఏఓ ప్రవీణ, నేతలు శ్యామ్‌రెడ్డి, గోపాలయ్య, చంద్రయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలే లక్ష్యం

ఓజిలి: అర్హులందరినీ గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేశారని వైస్ ఎంపీపీ టీ మీనాక్షి, సర్పంచ్ కే ప్రభాకర్‌రాజు అన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపాళెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఎంపీడీఓ రజనీకాంత్, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, జిల్లా కార్యదర్శి డీ మధుసూదన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

తనియాలిలో జగనన్న సురక్ష

దొరవారిసత్రం: తనియాలి సచివాలయం వద్ద జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. అధికారులు 638 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. వైస్ ఎంపీపీ దవ్వూరు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయమే ధ్యేయం

సైదాపురం: అర్హులందరికీ న్యాయం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కా ర్యక్రమాన్ని నిర్వహిస్తోందని జేసీఎస్ కన్వీనర్ ఎం రవికుమార్ యాదవ్ అన్నారు. సైదాపురంలో జగనన్న సుర క్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు శారద, రమాదేవి స్రవంతి పాల్గొన్నారు.

సంక్షేమమే తమ లక్ష్యం

నాయుడుపేట: సంక్షేమమే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నామని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. మండలంలోని గొట్టిప్రోలులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివకుమార్, ఏఓ గణేష్, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రమణ్యంరెడ్డి, ఓ కిషోర్ యాదవ్, బీ రమణయ్య, వీ వెంకటరమణయ్య, బీ సురాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కారిజాత, పెరియవట్టులో..

తడ: మండలంలోని కారిజాత, పెరియవట్టు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ కటారి జయజయరావు, ఎంపీడీఓ ఆమోసుబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జీ సురేష్‌రెడ్డి, ఎంపీపీ రఘురెడ్డి, సర్పంచ్ చిన్నప్పన్, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.







వెంకటగిరి రూరల్: సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ తనుజారెడ్డి, పెళ్లకూరులో.. ఎంపీపీ, నాయుడుపేట: గొట్టిప్రోలులో.. ఎంపీపీ

ఆపద్బాంధవులు



కోవిడ్ సమయంలో మృతదేహాన్ని ఖననం చేస్తున్న వలంటీర్లు

చిల్లకూరు: మండలంలోని వల్లిపేడు గ్రామంలో ఎంతో మంది కరోనా మహమ్మారి బారిన పడిన సమయంలో కుటుంబంలో ఉన్న వారు కూడా అండగా నిలిచే పరిస్థితి లేకపోయింది. ఆ సమయంలో గ్రామంలోని వలంటీర్లు గ్రామస్తులను తమ కుటుంబ సభ్యులుగా భావించి అండగా నిలిచారు. కోవిడ్‌తో గ్రామంలోని దాసరి సుందరమ్మ అనే మహిళ మృతి చెందింది. ఖననం చేసేందుకు గ్రామస్తులెవరూ ముందుకు రాలేదు. గ్రామంలోని వలంటీర్లు మురళీ, నవీన్ కలసి, సుందరమ్మ తమ కుటుంబ సభ్యురాలుగా భావించి, పీపీ కిట్లు ధరించి, ఆమె మృతదేహాన్ని ఖననం చేశారు. వలంటీర్లు చేసే సేవలకు గ్రామస్తులు సలాం చేస్తున్నారు.

ఏ అవసరం వచ్చినా ఆదుకున్నారు



కరోనా సమయంలో వలంటీర్లు ఆపద్బాంధవులుగా నిలిచారు. వారే లేకుంటే మరెంతో మంది చనిపోయేవారు. వారు తమ ఇంటికి కూడా వెళ్లకుండా సచివాలయంలోనే ఉంటూ గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా వెంటనే వచ్చి తీర్చారు. మా గ్రామంలో సుందరమ్మ మరణిస్తే ఆమె మృతదేహం దహనం చేయడానికి కూడా ఎవరూ ముందుకురాలేదు. వలంటీర్లే ముందుకు వచ్చి ఆమె మృతదేహాన్ని ఖననం చేశారు. అలాంటి వారిని నియమించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కలకాలం ఉండాలి. –మానికల మంగమ్మ, వల్లిపేడు

సంక్షేమం.. అభివృద్ధే సీఎం అజెండా



లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య తదితరులు

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం నాయుడుపేట మున్సిపాలిటీ జువ్వలపాళెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. గ్రామంలో పలువురు వివిధ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించడంతో అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారించేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ పెద్దల సారథ్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచే జనరంజక పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కే దీపిక, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, టీఎంఆర్ గ్రూప్ ప్రతినిధులు టీ మోహన్ రెడ్డి, కే మాధవరెడ్డి, ఎన్‌సీఆర్, ఎస్ ప్రసన్నకుమార్ రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, బీ మల్లికార్జున రెడ్డి, కే జయరామయ్య, వీ కిషోర్ యాదవ్, కే. జయరామయ్య పాల్గొన్నారు.

నూతన భవనాలకు ప్రతిపాదనలు పంపుతాం

చిల్లకూరు: స్థానిక గురుకుల బాలుర పాఠశాలలో నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఏపీ గురుకుల పాఠశాలల కార్యదర్శి పవన్‌మూర్తి తెలిపారు. చిల్లకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను ఈ నెల 10న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాల దుస్థితిని పరిశీలించారు. ఆయన నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని గురుకుల రాష్ట్ర కార్యదర్శికి సూచించగా ఆయన గురువారం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులపై ఆరా తీసారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించి వెంటనే వాటని తొలగించేలా చూడాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఆయన వెంట తిరుపతి జిల్లా గురుకుల కన్వీనర్ వీ జయభారతి, ప్రిన్సిపల్ మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.



శిథిలావస్థలో ఉన్న భవానాలను పరిశీలిస్తున్న ఏపీ గురుకుల కార్యదర్శి పవన్‌మూరి

ఎస్టీ గురుకులంలో ఇంటర్ ఖాళీల భర్తీకి చర్యలు

కోట: చిట్టేడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శేషవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ 14, బైపీసీ 24, హెచ్‌ఈసీ 17 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవం

రాపూరు: మండల వైస్ ఎంపీపీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తిరుపతయ్య ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు కుంచం రమణయ్య(బొజ్జనపల్లి), యాకసిరి వెంకటస్వామి(గుండవోలు), చిన్నశివరావమ్మ(కంబాలపల్లె), ఇండ్ల రమణమ్మ(పంగిలి), మాదమాల లక్ష్మీకుమారి(పెనుబర్తి), ఏటూరిగౌరి (రాపూరు బిట్1), కుమ్మరిగుంట ప్రసన్న (రాపూరు బిట్3), వెంకటరమణమ్మ (సంక్రాంతిపల్లె), పోలంరెడ్డి పెంచలరెడ్డి(సిద్ధవరం),ఈగా బుజ్జిరెడ్డి(తెగచర్ల), మన్నెం సింధూజ (వేపినాపి) ఎంపీడీఓ కార్యాలయానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అధ్యక్షతన సమావేశమయ్యా రు. ఎంపీటీసీ సభ్యులు బుజ్జిరెడ్డి వైస్ ఎంపీపీగా పెంచలరెడ్డిని ప్రతిపాదించగా రాపూరు బిట్1 ఎంపీటీసీ సభ్యురాలు గౌరి బలపరిచారు. దీంతో ఆయన ఎన్ని ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి, ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో సభ్యులు ఆయన్ను అభినందించారు. ఎంపీపీ చెన్నుబాల కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వైస్ ఎంపీపీ ప్రసన్న ఎంపీపీగా గత నెల 9వ తేదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆమె వైస్ ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పాజీ, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెంచలరెడ్డిని నాయకులు పీ మధురెడ్డి, దయాకర్‌రెడ్డి, ఎన్ రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న పెంచలరెడ్డి

పవన్ వ్యాఖ్యలు సమంజసం కాదు

దక్కిలి: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వలంటీర్లపై చేస్తున్న విమర్శలు సమంజసం కాదని ఎంపీపీ గోను రాజశేఖర్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని గర్వించేలా, ఆదర్శవంతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తే, దానిపై పవన్ కళ్యాణ్ ప్రజలను రెచ్చగొట్టేలా విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వలంటీర్లు గత నాలుగేళ్లుగా ఇంటింటికీ వెళుతూ ప్రజలకు సేవా దృక్పథంతో పనిచేస్తూ మన్ననలు పొందుతున్న వలంటీర్లపై చేసిన అసత్య ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



గాయపడిన తేజోమయ

నాయుడుపేటటౌన్: పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. ఓజిలి మండల మానమాల గ్రామానికి చెందిన తేజోమయ అతని భార్యతో పాటు కుమారుడిని తీసుకుని ద్విచక్రవాహనంపై నాయుడుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు వచ్చారు. కుమారుడికి వైద్యశాలలో చికిత్స చేయించుకుని తిరిగి పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ వీరి బైక్‌ను ఢీకొంది. దీంతో బైక్ నడుపుతున్న తేజోమయకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు చేయించి, మెరుగైన వైద్యం కోసం గూడూరు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పెళ్లకూరు: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శుక్రవారం పుల్లూరు సచివాలయ పరిధిలోని గ్రామాలల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురువారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం సుధాకర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

యూసీసీని వ్యతిరేకిద్దాం

గూడూరురూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అందరం వ్యతిరేకించాలని అఖిల పక్ష నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని షాదీ మంజిల్‌లో గురువారం, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, ఏఐటీయూసీ తదితర పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పలు రకాల అనుమానాలు రేకెత్తించేలా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సివిల్ కోడ్‌ను వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాలేషా, జే శివకుమార్, బీ చెంచురామయ్య, రహీం, పీ వెంకటేశ్వర్లు, ఈ చంద్రయ్య, జమాలుల్లా, ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా నిలవాలి



చిల్లకూరులో విద్యాసామగ్రిని ఇస్తున్న హెచ్‌ఎం



రాపూరు: విద్యాసామగ్రి అందజేస్తున్న దాత షఫీ

చిల్లకూరు: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అండగా నిలవాలని నెలబల్లిరెట్టపల్లె జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం విజయలక్ష్మి కోరారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లె ప్రధాన ప్రాథమిక పాఠశాలలో గురువారం దాతల సహకారంతో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. అనంతరం ఎగువరాజుపాళెం గ్రామానికి చెందిన ఎం శివయ్య పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్‌రావు, పీసీ చైర్ పర్సన్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: మండలంలోని సిద్ధవరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం నాయకుడు షఫీ గురువారం నోటుపుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం షకీల, ఉపాధ్యాయులు గౌస్‌మోహిద్దీన్ పాల్గొన్నారు.

తీర్థంపాడులో జగనన్న సురక్ష నేడు

దక్కిలి: మండలంలోని తీర్థంపాడు, మాధవయ్యపాళెం సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ ప్రసన్నకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో 11 రకాలు సేవలను ఈ కార్యక్రమంలో ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఎవరైనా సర్టిఫికెట్ల కోసం పేర్లు నమోదు చేసుకోకపోతే సమావేశం జరిగే సమయంలో దరఖాస్తు చేసుకుంటే అప్పటికప్పుడు సేవలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు.

వైభవం.. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నగరోత్సవం





సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నగరోత్సవం, స్వామివారి కల్యాణోత్సవం చేస్తున్న వేదపండితులు

నాయుడుపేటటౌన్: ఆడికృత్తిక సందర్భంగా గురువారం పట్టణంలోని షణ్ముగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల హరోం..హర.. నామస్మరణలతో పట్టణం హోరెత్తింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చదలవాడ మోహన్‌కృష్ణశర్మ అధ్వర్యంలో 108 మంది భక్తులు స్వామివారి వేలాయుధాలను చేతపట్టి స్వామివారి నగరోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద స్వామివార్ల కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద పెద్దఎత్తున ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉభయ దాతలు భక్తుల సారథ్యంలో వేదపండితులు పంచామృతాభిషేకం జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎం సుధాకర్‌రాజు, శ్రీదేవి, ఎస్ శ్రీనివాసులు, అరుణ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ గౌరవ అధ్యక్షుడు రవికుమార్ శర్మ, అధ్యక్షుడు గణేష్ శర్మ పాల్గొన్నారు.



వేలాయుధాలతో నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆదర్శ ఉద్యోగులకు సన్మానం



ఆదర్శ ఉద్యోగులకు ప్రోత్సాహక చెక్కు అందజేస్తున్న డీఎం రామకృష్ణ

వెంకటగిరి: స్థానిక ఆర్టీసీ డిపోలో గురువారం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఏ రామకృష్ణ మాట్లాడుతూ డ్రైవర్లు ఎస్‌డీ ఇంతియాజ్, యు రవి ఇంధనం పొదుపు చేసినందుకు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల ద్వారా డిపోకు అత్యధికంగా ఆదాయం తీసుకువచ్చిన విభాగంలో నేతాజీ, సుబ్బారెడ్డిని ఆదర్శ ఉద్యోగులుగా గుర్తించి నగదు ప్రోత్సాహకాలిచ్చి, సన్మానించినట్లు తెలిపారు. వీరి స్ఫూర్తితో మిగిలిన ఉద్యోగులు ప్రయాణికుల మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి డిపో ఏఎం ఈ శివాజీ, ప్రభాకర్, నారాయణ, చిరంజీవి, రాజా తదితరులు పాల్గొన్నారు.